

అర్జీల పరిష్కారంలో నిర్లక్ష్యం ప్రదర్శిస్తే చర్యలు

ప్రజాశక్తి-నెల్లూరు: ప్రజాసమస్యల పరిష్కార వేదిక అర్జీల పరిష్కారంలో నిర్లక్ష్యంగా ఉంటే చర్యలు తప్పవని జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా అధికారులను హెచ్చరించారు. సోమవారం స్థానిక కలెక్టరేట్‌లోని తిక్కన ప్రాంగణంలో కలెక్టర్ ప్రజాసమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని నిర్వహించారు. కలెక్టర్‌తో పాటు జాయింట్ కలెక్టర్ మొగిలి వెంకటేశ్వర్లు, జిల్లా రెవెన్యూ అధికారి విజయకుమార్, డిపివో శ్రీధర్‌రెడ్డి, హౌసింగ్ పీడీ వేణుగోపాల్ ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వివిధ సమస్యలపై ప్రజలు అందించిన అర్జీలను జాప్యం లేకుండా వెంటనే పరిష్కరించేందుకు ఆయాశాఖల అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. ప్రధానంగా భూసమస్యలు, ఇతర రెవెన్యూ అంశాలకు సంబంధించి అర్జీలు ఎక్కువగా వస్తున్నాయని వాటిని పరిష్కరించే దిశగా అధికారులు ప్రత్యేక శ్రద్ధపెట్టాలన్నారు. కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా స్థాయి అధికారులు పాల్గొన్నారు.

అర్జీలు స్వీకరిస్తున్న కలెక్టర్

వ్యవసాయంలో నూతన ప్రయోగం

ప్రజాశక్తి-నెల్లూరు

రోజురోజుకు పెరుగుతున్న ఖర్చులతో వ్యవసాయం ద్వారా ఆదాయార్జన తగ్గిపోతున్న నేపథ్యంలో జిల్లాలో వినూత్నంగా ఛాంపియన్ ఫార్మర్ (వ్యవసాయ విజేతలు) అనే నూతన విధానాన్ని ప్రయోగాత్మకంగా అమలు చేయబోతున్నట్లు కలెక్టర్ హిమాన్షు శుక్లా తెలిపారు. సోమవారం సాయంత్రం కలెక్టరేట్‌లోని ఎస్ఆర్ శంకరన్ హాల్లో పాజిటివ్ పబ్లిక్ పర్సెప్షన్, సీజనల్ వ్యాధులు, వ్యవసాయం, ప్రధానమంత్రి ఆదర్శ గ్రామ యోజన, ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసుల బాధితులకు పరిహారం చెల్లింపు తదితర అంశాలపై సబ్‌కలెక్టర్లు, ఆర్డీవోలు, మున్సిపల్ కమిషనర్లు, ఎంపిడీవోలు, తహశీల్దార్లతో కలెక్టర్ వీడియో కాన్ఫరెన్సు నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి మండలంలోని ఒక గ్రామంలో నెలలో ఒకరోజు సివిల్ రైట్స్ డే నిర్వహించాలన్నారు. జిల్లాలో యానాదులు ఎక్కువగా ఉన్నందున వారికి అధిక ప్రాధాన్యత నివ్వాలన్నారు. కేవలం భూ సంబంధ విషయాలే కాకుండా మిగిలిన అన్ని సమస్యలపై చర్చించాలన్నారు. మండల, డివిజనల్ స్థాయిలో పరిష్కారమయ్యే కేసుల ను జిల్లా కేంద్రం వరకు తీసుకురాకూడదన్నారు. వ్యవసాయంపై సమీక్షిస్తూ జిల్లాలోని అర్హత కలిగిన ప్రతి ఒక్క కౌలు రైతుకు సిసిఆర్సి కార్డులు అందజేయాలన్నారు. వారికి బ్యాంకుల ద్వారా రుణాలు ఇప్పించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. అదేవిధంగా వ్యవసాయాన్ని రైతులకు లాభసాటిగా తయారు చేసేందుకు జిల్లాలో నూతన విధానాన్ని అవలంబిస్తున్నామన్నారు. ఇందుకుగాను జిల్లాలోని 722 గ్రామ పంచాయతీల నుండి ఔత్సాహిక రైతులను ఎంపిక చేసి వారిని వ్యవసాయ విజేతలుగా తీర్చిదిద్దుతామన్నారు. వ్యవసాయ అధికారుల సూచనలు, సలహాలను పాటిస్తూ పంట పురోగతిని చూపిస్తూ, ప్రత్యామ్నాయ పంటలపై మొగ్గు చూపేవారుగా, సాగు నీటి నిర్వహణలో నైపుణ్యం సాధించేవారిగా, మంచి ఎరువులు, పురుగుమందుల నిర్వహణ పద్ధతులు పాటించే విధంగాను, సాగులో మెరుగైన వ్యవసాయ యంత్రాలను ఉపయోగించే విధంగా, పోస్ట్ హార్వెస్ట్ టెక్నిక్‌లను ఉపయోగించడం, మార్కెటింగ్‌పై అవగాహన కల్పించడం, సేంద్రియ వ్యవసాయాన్ని ఆదరించడం తదితర నైపుణ్యాలను అందిపుచ్చుకునే విధంగా తయారు చేస్తామన్నారు. వారిని ఆదర్శంగా తీసుకుని మిగతా రైతులు ప్రత్యామ్నాయ పంటలు సాగుకు మరింత విధంగా అలాగే ఆధునిక సాంకేతికత మేళవించి వ్యవసాయాన్ని లాభసాటిగా చేసుకునేందుకు అవకాశం ఉంటుందన్నారు. విత్తనం దశ నుండి పంట అమ్మకం దశ వరకు అన్ని పరిస్థితుల్లో వారికి చేదోడుగా ఉంటా మన్నారు. అదేవిధంగా వర్షాలు పడే ప్రస్తుత కాలంలో సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశం ఉన్నందున అన్ని ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ముఖ్యంగా గ్రామాల్లో పారిశుధ్యం పై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు.ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ యం. వెంకటేశ్వర్లు, డిఆర్ఓ విజయ్ కుమార్, జడ్పీ సీఈవో మోహన్ రావు, జిల్లా వ్యవసాయ అధికారి సత్యవాణి, సోషల్ వెల్ఫేర్ డిడి శోభారాణి తదితరులు పాల్గొన్నారు.

వీడియో కాన్ఫరెన్స్‌లో కలెక్టర్

మాట్లాడుతున్న తహశీల్దార్

తహశీల్దార్ ఎదుట రౌడీషీటర్ల హాజరు

ప్రజాశక్తి-ఉలవపాడు: స్థానిక పోలీస్ స్టేషన్ పరిధిలోని 15 మంది రౌడీ షీటర్స్ ను సోమవారం సత్ప్రవర్తన కోసం తహశీల్దార్ టి.శ్రీనివాసులు ఎదుట హాజరు పరిచినట్లు స్థానిక ఎస్ఐ అంకమ్మరావు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రౌడీషీటర్ వద్ద 6 నెలలు సత్ప్రవర్తన కోసం లక్ష రూపాయలకు బాండ్ తీసుకుని బైండోవర్ చేశామన్నారు.ఎవరైనా రౌడీ షీటర్స్ సత్ప్రవర్తన కలిగి ఉండకపోయినా, ప్రజాశాంతికి ఎటువంటి ఇబ్బంది కలిగించిన వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోబడుతుందని తెలిపారు. రౌడీ షీటర్లు ఎవరైనా అక్రమ కార్యకలాపాలు చేసి ఉన్నట్లయితే సమాచారాన్ని మాకు తెలపగలరని కోరుతున్నామని తెలిపారు. సమాచారం తెలిపిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడును అని తెలిపారు.

ట్రాఫిక్ సిగ్నల్స్ ఏర్పాటు చేయాలి

ప్రజాశక్తి-నెల్లూరు: వనంతోపు సెంటర్ ప్రాంతంలోని మినీ బైపాస్ రోడ్డు వద్ద ట్రాఫిక్ సిగ్నల్స్ ఏర్పాటు చేయాలని, సెంటర్‌లో నాలుగు వైపులా వాహనాలు వేగంగా వచ్చే అవకాశం ఉన్నందున స్పీడ్ బ్రేకర్లను , ట్రాఫిక్ కానిస్టేబుల్ ను ఏర్పాటు చేసి రోడ్డు ప్రమాదాల నివారణకు, ట్రాఫిక్ సమస్యకు పరిష్కారం చూపించాలని స్థానిక సిపిఎం శాఖలు డిమాండ్ చేశాయి. సోమవారం సిపిఎం రూరల్ కమిటీ సభ్యులు పోతురాజు శ్రీనివాసుల ఆధ్వర్యంలో 20, 21 డివిజన్ ప్రాంతాలకు సంబంధించిన సచివాలయాల అడ్మిన్‌లను కలిసి సమస్యను వివరించారు. అనంతరం ఈ సమస్యను జిల్లా అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని కోరుతూ వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో సిపిఎం రూరల్ కమిటీ సభ్యులు పోతురాజు. శ్రీనివాసులు, 21 డివిజన్ సిపిఎం కార్యదర్శి ఏ. శ్రీనివాసులు 20 డివిజన్ కార్యదర్శి ఎన్ రమణయ్య, పార్టీ సభ్యులు దేవ సహాయం, ముని, గిరి, సుధాకర్, కదిరి వేలు పార్టీ సానుభూతిపరులు పాల్గొన్నారు.

ఐక్య పోరాటాలకు సిద్ధం కావాలి

మాట్లాడుతున్న కొత్తగా ఎన్నికైన సిఐటియు నాయకులు

ప్రజాశక్తి-నెల్లూరు : కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంభిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలపై కార్మిక వర్గం ఐక్య పోరాటాలకు సిద్ధం కావాలని సిఐటియు జిల్లా 12వ మహాసభలు పిలుపు నిచ్చిందని నూతన కమిటీ సభ్యులు పేర్కొన్నారు. స్థానిక సిఐటియు కార్యాలయంలో కమిటీ సభ్యులు సోమ వారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో నాయకులు మహసభలలో ఆమోదించిన తీర్మానాలు తెలియజేసి నాయకత్వాన్ని పరిచయం చేశారు.సమావేశంలో పాల్గొన్న సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు కె.అజయ్ కుమార్, నూతన ప్రధాన కార్యదర్శి గోగుల శ్రీనివాసులు, అధ్యక్షులు డివి. ప్రసాద్ మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి వచ్చిన లేబర్ కోడ్లను ఎపిలోని కూటమి ప్రభుత్వం శరవేగంగా అమలు చేయడానికి పూనుకుంటుందన్నారు. దీనిలో భాగంగానే ఎనిమిది గంటల పని విధానాన్ని రద్దుచేసి 13 గంటల వరకు కార్మికులతో పని చేయించుకునే పద్ధతిని ఆమోదించడం సిగ్గుచేటన్నారు. జిల్లా మహాసభలలో జిల్లాకు సంబంధించిన పలు అంశాలపై చర్చించి తీర్మానాలు చేయడమైనదని తెలియజేశారు. కంటైనర్ టెర్మినల్ అదాని తన సొంత పోర్టుకు తరలించకపోవడం వల్ల ఈ జిల్లాకు తీవ్రమైన నష్టం జరిగిందని పేర్కొన్నారు. కంటైనర్ టెర్మినల్ కృష్ణపట్నం పోర్టు కొనసాగింపునకు రాష్ట్ర ప్రభుత్వం చొరవ తీసుకోవాలని తెలిపారు. అక్టోబర్ 15వ తేదీ నుంచి విద్యుత్ కాంట్రాక్ట్ కార్మికులు చేస్తున్న సమ్మెకు సిఐటియు మద్దతు తెలుపుతుందని పేర్కొన్నారు. జిల్లాలో కార్పొరేట్ సంస్థలకు అప్పజెప్పిన భూముల నేటికీ నిరుపయోగంగా ఉన్నాయని వాటిలో పరిశ్రమలు స్థాపించి స్థానిక యువతకు ఉపాధి కల్పించాలని ఈ మహాసభల్లో చర్చించామన్నారు. కోవూరు సుగర్ ఫ్యాక్టరీ కార్మికులకు పెండింగ్లో ఉన్న జీతాలను వెంటనే చెల్లించాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. వాహనాల ఫిట్నెస్ ప్రయివేటు ఏజెన్సీలకు అప్పగించే విధానాన్ని రద్దుచేసి ప్రభుత్వమే నిర్వహించాలని ఈ మహాసభల్లో తీర్మానించినట్లు తెలిపారు. సిఐటియు జిల్లా మహాసభల్లో 23 మందితో నూతన ఆఫీస్ బేరర్స్ కమిటీ ఏర్పడిందని, 114 మందితో జిల్లా కౌన్సిల్ ఏర్పడిందని తెలియజేశారు. సమావేశంలో జిల్లా కోశాధికారి దుగ్గిరాల అన్నపూర్ణమ్మ, సిఐటియు ఉపాధ్యక్షులు రెహనా బేగం, అల్లాడి గోపాల్, సిఐటియు జిల్లా కార్యదర్శులు కె. సురేష్, ఎం.రాజా పాల్గొన్నారు.

వర్షాకాలపు చర్యలపై పర్యవేక్షణ

ప్రజాశక్తి-నెల్లూరు కార్పొరేషన్

వర్షాల కారణంగా ఏర్పడే సమస్యల పరిష్కారం కోసం తీసుకుంటున్న చర్యలను నగర కమిషనర్ నందన్ పర్యవేక్షించారు. 28, 29 డివిజన్ల జి.ఎన్.టి రోడ్డు ఎస్.బి.ఐ బ్యాంక్, సాయి బాబా టెంపుల్ ప్రాంతంలో పర్యటించారు.వర్షపు నీరు రోడ్లపై నిలబడకుండా డ్రెయిను కాలువల ద్వారా సాఫీగా ప్రవహించేలా చర్యలు తీసుకోవాలని సిబ్బందికి సూచించారు. డ్రెయిను కాలువలలో మురుగు నీటి ప్రవాహానికి అడ్డంకులు లేకుండా క్రమం తప్పకుండా పూడికతీత పనులను చేపట్టాలని, కాలువలలోని సిల్ట్ ను ఎప్పటికప్పుడు రోడ్లపై నుంచి తొలగించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. నూతన డ్రెయిను కాలువలు, సిసి రోడ్ల నిర్మాణ పనులను కమిషనర్ పర్యవేక్షించారు. నూతన భవనాలకు అనుమతులు, అసెస్మెంట్ డిమాండ్లను తనిఖీ చేశారు.. ఖాళీ స్థలం పన్నులను చెల్లించే విధంగా సంబంధిత స్థలాల యజమానులకు నోటీసులు జారీ చేయాలని ఆదేశించారు.కార్యక్రమంలో నెల్లూరు నగరపాలక సంస్థ ఇంజినీరింగ్ విభాగం, శానిటేషన్, రెవెన్యూ, టౌన్ ప్లానింగ్ విభాగాల అధికారులు, వార్డు సచివాలయ కార్యదర్శులు, సిబ్బంది పాల్గొన్నారు.

తేలు కాటుకు గురైన బాలుడి ప్రాణాలను కాపాడిన కిమ్స్ వైద్యులు

ప్రజాశక్తి-నెల్లూరు: తేలు కాటుకు గురై ప్రాణాపాయ స్థితిలోని బాలుడికి కిమ్స్ వైద్యులు సరైన వైద్యసేవలందించి ప్రాణాలను కాపాడారు. సోమవారం కిమ్స్ వైద్యశాలలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో మీడియాకు వివరాలు వెల్లడించారు. తిరుపతి జిల్లా, తడ మండలం, పాముల మెట్ట గ్రామానికి చెందిన పట్టి అభిలాష్ తేలు కాటుకు గురయ్యాడన్నారు. తేలు కాటుకు గురైనట్లు గుర్తించిన ఆ బాలుడి తల్లిదండ్రులు సూళూరుపేట ప్రాంతంలోని ఓ ప్రయివేట్ వైద్యశాలకు వైద్య చికిత్సల నిమిత్తం తరలించారన్నారు. ఆ బాలుడి ఆరోగ్య పరిస్థితి విషమించడంతో హుటాహుటిన నగరంలోని కిమ్స్ వైద్యశాలకు తీసుకొచ్చారన్నారు. కిమ్స్ వైద్యశాలలోని అత్యవసర విభాగం వైద్యులు పరీక్షలు నిర్వహించి అభిలాష్ గుండె పనితీరు పూర్తిగా మందగించినట్లు గుర్తించారన్నారు. కార్డియాలజిస్టు డాక్టరు హెచ్ నాగరాజరావు, పిడియాట్రిక్స్ ఇంటెన్సివిస్ట్ డాక్టరు ఆర్.మురార్జి, ప్రిడియాట్రిషన్ డాక్టరు భార్గవ్, ఇంటెన్సివిస్ట్ హెచ్ఓడి డాక్టరు వి.జగదీష్, డాక్టరు బి.పల్లవి పర్యవేక్షణలో తేలు కాటుకు విరుగుడు మందు, గుండెకు వెంటిలేటర్ మీద చికిత్సలు విజయవంతంగా నిర్వహించామన్నారు. సిపిఆర్ చేసి గుండెను తిరిగి పనిచేసే విధంగా వైద్యబృందం శ్రమించిందన్నారు.ప్రస్తుతం ఆ బాలుడు పూర్తి స్థాయిలో ఆరోగ్యవంతుడిగా వైద్యులు, సిబ్బంది తీర్చి దిద్ది సురక్షితంగా వైద్యశాల నుంచి డిశ్చార్జ్ చేశామన్నారు. తేలు కాటుకు గురై ఆరోగ్యం పూర్తిగా క్షిణించి చివరిదశలో వైద్యశాలకు తీసుకొచ్చినప్పటికీ కిమ్స్ వైద్యులు సమిష్టిగా కృషి చేసి ఎంతో శ్రమించి బాలుడి ప్రాణాలను కాపాడారని, రోగులకు విశిష్ట సేవలందిస్తూ వైద్యశాల పేరు ప్రతిష్ఠలను పెంపొందిస్తున్న వైద్య బృందాన్ని పేరు పేరునా వైద్యశాల ఎగ్జి క్యూటివ్ డైరెక్టర్ టి.గిరినాయుడు, చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ డాక్టరు ఎస్ సతీష్‌కుమార్, మెడికల్ కో ఆర్డినేటర్ డాక్టరు శ్రీధర్‌రెడ్డిలు అభినందించారు.

మాట్లాడుతున్న కిమ్స్ వైద్యులు

రైతాంగ సమస్యల పరిష్కారమే ధ్యేయం

ప్రజాశక్తి-నెల్లూరు: ఏపి రైతు సంఘం జిల్లా 14వ మహాసభలో రైతాంగ సమస్యల పరిష్కారానికి నిర్వహించే ఉద్యమాలు, పోరాటాలు తదితర అంశాలకు సంబంధించిన నాయకులు పలు తీర్మానాలు చేశారని, వాటి అనుగుణంగా భవిష్యత్తులో కార్యక్రమాలు నిర్వహించి ప్రభుత్వం రైతుల సమస్యలకు పరిష్కారం కోసం ఏపి రైతు సంఘం జిల్లా కమిటీ పనిచేస్తుందని ఆ కమిటీ కార్యదర్శి మూలి వెంగయ్య స్పష్టం చేశారు. సోమవారం నగరంలోని రామచంద్రారెడ్డి భవన్‌లో ఏపి రైతు సంఘం జిల్లా నూతన కమిటీ ఆధ్వర్యంలో విలేకర్ల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ రూరల్ మండల పరిధిలోని ములమూడి గ్రామంలో మహాసభలు ఘనంగా నిర్వహించామన్నారు. ఈ సందర్భంగా దేశ, రాష్ట్ర, జిల్లాకు సంబంధించిన పలు రైతాంగ సమస్యలపై సుదీర్ఘమైన చర్చలు నిర్వహించి పలు తీర్మానాలు చేశామన్నారు. ఈ తీర్మానాలల్లో ప్రధానంగా గడిచిన 5 సంవత్సరాల క్రితం జిల్లాకు వర ప్రసాదంగా ఉన్న సోమశిల ప్రాజెక్టు అఫ్రాన్ దెబ్బతిన్నదని, దీని వల్ల ప్రాజెక్టు ఉనికి కోల్పోయే ప్రమాదం ఉందన్నారు. ఈ సమస్యను రైతు సంఘం పలు మార్లు ప్రభుత్వం దృష్టికి తీసుకొచ్చినా నేటి వరకు పరిష్కారించేందుకు అవసరమైన చర్యలు తీసుకోలేదన్నారు. రైతులకు యూరియాను అవసరమైన మేరా సరఫరా చేసేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకో వాలన్నారు. సమావేశంలో ఏపి రైతు సంఘం జిల్లా అధ్యక్షులు పి. జనార్ధన్, జిల్లా కమిటీ ఉపాధ్యక్షులు చంద్ర రాజగోపాల్, పి.శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న రైతు సంఘం నాయకులు

క్రీడల్లో సత్తాచాటిన టిఆర్ఆర్ విద్యార్థులు

ప్రజాశక్తి-కందుకూరు: టిఆర్ఆర్ జూనియర్ కాలేజి విద్యార్థులు క్రికెట్,బ్యాస్కెట్ బాల్ క్రీడా పోటీలలో సత్తా చాటారు.టి ఆర్ ఆర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలకు చెందిన విద్యార్థినిలు పి. వెంకట దీపిక,పి. వాణి, బాస్కెట్బాల్ అండర్ 19. క్రీడలు ఈనెల 9 నుంచి 11 వరకు డాక్టర్ ఎన్టీఆర్ ఎంహెచ్ స్కూల్ శ్రీకాకుళంలో జరుగగా, వాటిలో ఈ ఇరువురు విద్యార్థినిలు తృతీయ స్థానం సంపాదించి మెరిట్ సర్టిఫికెట్లు పొందారని ప్రిన్సిపల్ నాగూర్ వలి తెలిపారు.అదే విధంగా స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఆంధ్ర ప్రదేశ్ 68.వ పాఠశాల క్రీడలు అండర్ 19. క్రికెట్ ఛాంపియషిప్‌లో రాష్ట్ర టీం ఎంపిక 2024 - 25 క్రికెట్ పోటీలు కష్ణాజిల్లా స్కూల్ ఫెడరేషన్ వారు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడలు శారీరక, మానసిక దృఢత్వానికి అత్యవసరమన్నారు.అంతే కాకుండా ప్రభుత్వ ఉద్యోగాలలో స్పోర్ట్స్ కోటా కింద ఉద్యోగాలు సునాయాసంగా పొందవచ్చని తెలిపారు. విద్యతో పాటు విద్యార్థులు క్రీడల పట్ల కూడా మక్కువ కలిగి ఉండాలని సూచించారు.



వివిధ సమస్యలపై కమిషనర్‌కు వినతి

ప్రజాశక్తి-కందుకూరు: పురపాలకసంఘ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజాఫిర్యాదులు,డయల్ యువర్ కమిషనరు కార్యక్రమం ద్వారా5 ఆర్జీలు వచ్చినట్టు మున్సిపల్ కమిషనర్ కె.అనుష తెలిపారు. కార్యక్రమంలో అందరు సెక్షన్ హెడ్స్ పాల్గొన్నారు. ప్రతి సోమవారం కందుకూరు పురపాలకసంఘ కార్యాలయము కమీషనర్ చాంబర్‌లో జరగే ప్రజా పిర్యాదుల కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

పేకాట రాయుళ్లు అరెస్ట్

ప్రజాశక్తి-కందుకూరు: మండలంలోని కోవూరు గ్రామంలో పేకాట శిభిరంపై పోలీసులు దాడి చేశారు.కందుకూరు రూరల్ ఎస్ఐ బి. బి. మహేంద్ర కు రాబడిన సమాచారం మేరకు కోవూరు గ్రామ శివారులో పాత అంగన్వాడీ భవనంలో సోమవారం పేకాట ఆడుతున్న 10 మందిని అదుపులోకి తీసుకొని వారి వద్ద నుండి 6450 రూపాయలు, 6 సెల్ ఫోన్లు సీజ్ చేసి కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.అదుపులోకి తీసుకున్న పేకాట రాయుళ్లను కోర్టులో హాజరు పరచనున్నటు తెలిపారు.

కల్తీ మద్యాన్ని అరికట్టాలి

ప్రజాశక్తి-కందుకూరు : మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పిలుపు మేరకు కందుకూరు నియోజకవర్గంలో మాజీ శాసనసభ్యులు బుర్రా మధుసూదన్ యాదవ్ సూచన మేరకు ప్రోహిబిషన్ అండ్ ఎక్సైంజ్ అధికారికి కల్తీ మద్యాన్ని అరికట్టాలని సోమవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా మహిళా నాయకులు మాట్లాడుతూ రాష్ట్రంలో ఇటీవల బట్టబయలైన కల్తీ మద్యం తయారీ,సరఫరా చూస్తే చాలా ఆందోళన కలుగుతుంది.క్రమంగా సాగుతున్న ఈ దందా రాష్ట్రంలో పలుచోట్ల కనిపిస్తున్నాయి. కేవలం స్పిరిట్ రసాయనాలతో తయారుచేసిన కల్తీ మద్యాన్ని పాపులర్ బ్రాండ్లను తలపించేలా బాటిళ్లపై నకిలీ లేబుల్స్ అంటించి సరఫరా చేస్తున్నారన్నారు.గత కొన్ని నెలలుగా నెల్లూరు, విజయవాడ, ఏలూరు పాలకొల్లు ,పరవాడ తదితర ప్రాంతాల్లో సైతం నకిలీ మద్యం పట్టుబడింది. రాష్ట్రంలో టిడిపి కూటమి ప్రభుత్వం ఏర్పడిన నాటి నుంచి దాదాపు 421 మంది నకిలీ కల్తీ మద్యం వల్ల మరణించినట్లు వార్తాపత్రికల ద్వారా కూడా తెలిసింది. తంబలపల్లి నకిలీ మద్యం దోషులను వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు.కార్యక్రమంలో కందుకూరు నియోజకవర్గం మహిళా విభాగం అధ్యక్షులు తుళ్లూరి ఆదిలక్ష్మి, దేవరకొండ ఆదిలక్ష్మి, కందుకూరు టౌన్ మహిళ అధ్యక్షురాలు వసంత లక్ష్మీ,తన్నీరు ధరణి, జంపని అనురాధ, లక్ష్మి, ఆదామ్ బీబి,మల్లికా,సుందరమ్మ, తదితరులు పాల్గొన్నారు.

కందుకూరులో

ప్రజాశక్తి-నెల్లూరు అర్బన్: రాష్ట్రంలో విచ్చలవిడిగా తయారవుతున్న నకిలీ మద్యానికి వ్యతిరేకంగా సోమవారం ఎమ్మెల్సీ మరియు వైఎస్ఆర్సిపి సిటి ఇంచార్జ్ పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో మహిళలు ఆ పార్టీ నాయకురాలు, కార్యకర్తలు స్థానిక నీలగిరి సంఘం వద్ద గల ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ స్టేషన్ ఎదుట ధర్నా చేసి నిరసనను తెలియజేశారు. అనంతరం ఎక్సైజ్ అధికారి పి. రమేష్ బాబును చంద్రశేఖర్ రెడ్డి వారి కార్యకర్తలతో కలిసి వినతి పత్రాన్ని అందజేశారు. కార్యక్రమంలో యువజన విభాగం నాయకులు ఊటుకూరు నాగార్జున, విద్యార్థి విభాగం నాయకులు ఆశ్రిత రెడ్డి, మహిళా నాయకురా, కార్యకర్తలు పాల్గొన్నారు.

నెల్లూరులో

రాష్ట్ర శిక్షణ తరగతులను జయప్రదం చేయండి

ప్రజాశక్తి-విడవలూరు: వచ్చే నెల నవంబర్ 1,2తేదీల్లో రజకులకు రాష్ట్ర శిక్షణ తరగతులను జయప్రదం చేయాలని ఎపి రజకవృత్తిదారుల రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మన్నూరు భాస్కరయ్య పిలుపునిచ్చారు. సోమవారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ తెలుగుదేశం కూటమి ప్రభుత్వం ఎన్నికల ప్రణాళికలో రజకులకు ఇచ్చిన హామీలు అమలు జరపాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఎన్నికల సందర్భంగా రాష్ట్రంలో ఏర్పడ్డ తెలుగుదేశం కూటమి ప్రభుత్వం రజక అభివద్ధి- సంక్షేమ కార్పొరేషన్ ద్వారా బడ్జెట్లో కేటాయించిన నిధులు కనీసం 1000 కోట్ల రూపాయలు రజకుల అభివృద్ధికి ఖర్చు చేయాలని, 90 శాతం సబ్సిడీతో రజక వృత్తిదారులకు 2 లక్షల రూపాయలు రుణాలు ఇవ్వాలని, జీవో నెంబర్ 26 ప్రకారం రాష్ట్రంలో వివిధ ప్రభుత్వ శాఖలలో ఖాళీగా ఉన్న దోబీ పోస్టులు భర్తీ చేసి రజక యువతి యువకులకు ఉపాధి కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు, అధ్యక్ష కార్యదర్శులు నేరెళ్ల శ్రీనివాసులు, రేకులకుంట అంకయ్య, మండల కమిటీ నాయకులు కోమటికుంట్ల కృష్ణ, నేరెళ్ల బాల సుబ్రహ్మణ్యం, కంచర్ల రమణయ్య, స్వరాభి శ్రీనివాసులు, రంపాటి శ్రీనివాసులు, నేరెళ్ల పవన్, మన్నూరు శంకరయ్య, వెల్లూరు తిరుమల, గోపి, బాపనపల్లి రమేష్, వెల్లూరు చిన్న గోపి, కంచర్ల వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

రైల్వే రోడ్డు గుంతలమయం..

అవస్థల్లో ద్విచక్రవాహనదారులు

నిద్రావస్థలో అధికారులు

ప్రజాశక్తి-కోవూరు: స్థానిక రైల్వే రోడ్డుకు వెళ్లే రోడ్డు గుంతలమయంగా ఉంది. ద్విచక్రవాహనదాలు గుంతలో పడి గాయాలైన సందర్భాలున్నాయి. అదే విధంగా విద్యార్థులు సైకిల్లపై స్కూల్‌కు వెళ తుంటే వారు కూడా కిందపడి గాయాలయ్యాయి. ఇటు అధికారులు పట్టించుకోవడం లేదు. బజార్ సెంటర్ చిన్నపాటి వర్షానికే రోడ్డు గుంతలమయంగా ఉంటుంది. సంబంధిత అధికారులు,పాలకులు గుంతలమయంగా ఉన్న రోడ్డును బాగు చేయించాలని పలువురు స్థానికులు కోరుతున్నారు.



17న ప్రత్యేక విద్యుత్ అదాలత్

ప్రజాశక్తి-నెల్లూరు: టౌన్ డివిజన్ పరిధిలోని రామ్మూర్తి నగర్ సబ్ డివిజన్, ఏ.కె. నగర్ సబ్ డివిజన్, రాజేంద్ర నగర్ సబ్ డివిజన్‌ల పరిధిలోని విద్యుత్ వినియోగదారుల సౌకర్యార్థం విద్యుత్ సమస్యల పరిష్కారం పై ప్రత్యేక విద్యుత్ అదాలత్ నిర్వహిస్తున్నట్లు టౌన్ డివిజన్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ ఎం. శ్రీధర్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ లోక్ అధాలత్ కార్యక్రమం 17 వ తేదీ శుక్రవారం మధ్యాహ్నం 3:00 గంటల నుండి సాయంత్రం 5.00 గంటల వరకు మిని బైపాస్ రోడ్డు లోని రామ్మూర్తి నగర్ సబ్ డివిజన్ (మిలీనియం సబ్ స్టేషన్ ప్రక్కన) నందు కన్స్యూమర్ గ్రీవెన్స్ రెడ్రెసెల్ ఫోరం (సి.జి.ఆర్.ఎఫ్) వారి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

పౌష్టికాహారంపై అవగాహన

ప్రజాశక్తి-కందుకూరు: 8 వ రాష్ట్రీయ పోషణ మహా కార్యక్రమం సిడిపిఒ ఉషారాణి ఆదేశాల మేరకు కందుకూరు మండలం ఓగూరు ఫోర్ అంగన్వాడి సెంటర్లో సోమవారం నిర్వహించడం జరిగింది . ఈ కార్యక్రమానికి గ్రామం లోని తల్లులు ,అంగన్వాడి కార్యకర్తలు పాల్గొన్నారు. సూపర్వైజర్ యు ప్రభావతి తల్లులకు ప్రీస్కూల్ కు పిల్లలను పంపించాలని తెలియజేశారు.మూడు నుండి ఆరు సంవత్సరాల పిల్లలు అంగన్వాడీ సెంటర్లో ఆహ్లాదకరమైన వాతావరణంలో ఆడుతూ పాడుతూ వాళ్ల బాల్యాన్ని చక్కగా ప్రీస్కూల్ కార్యక్రమాలు నేర్చుకుంటారన్నారు. దీని మూలంగా వారికి భయం అనేది లేకుండా అందరితో చురుగ్గా ప్రతి విషయంలో ఫాస్ట్ గా ఉంటారు. నిర్బంధంగా ప్రవేట్ స్కూల్స్ లో చేర్పించి నిర్బంధ విద్య నేర్పినందువలన పిల్లలు భయంగా పెరగాతారని తెలిపారు. అంగన్వాడీ కార్యకర్తలు కళ్యాణి ,రమణమ్మ, మాలతి, మాధవి పాల్గొన్నారు.

చేపల మాఫియాపై చర్యలు

ప్రజాశక్తి-నెల్లూరు : కండలేరు జలాశయం లో అక్రమంగా చేపల వేట సాగిస్తూ యానాదుల పొట్టకొడుతున్న మాఫియా పై చర్యలు తీసుకోవాలని యానాదుల సంక్షేమ సంఘం డిమాండ్ చేసింది. సోమవారం కలెక్టరేట్ ఎదుట యానాదుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ధర్నా చేసి నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా యానాదుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కెసి పెంచలయ్య మాట్లాడుతూ కండలేరు జలాశయం పరిధిలో 25 కాలనీలో 400 మంది సభ్యత్వం కల్గి ఉన్నారని, వేలాది మంది యానాదులు జలాశయం పై ఆధారపడి జీవనం సాగిస్తున్నారన్నారు. అయితే కొంతమంది ముఠా గా ఏర్పడి ఇతర జిల్లాల నుంచి సంబంధం లేని వ్యక్తులను తీసుకొచ్చి అక్రమంగా చేపల వేట సాగిస్తూ యానాదుల పొట్ట కొట్టడం దారుణమని పేర్కొన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.కార్యక్రమం లో యానాదుల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు మానికల మురళీ, మహిళా అధ్యక్షురాలు చెంబేటి ఉష, యూత్ లీడర్ బిట్రా ప్రసాద్, సోమయ్య పాల్గొన్నారు.

స్థల ఆక్రమణపై ఫిర్యాదు

ప్రజాశక్తి-గుడ్లూరు: విద్యుత్తు సబ్‌స్టేషన్ పరిధిలోని 20 సెంట్లు రియల్ ఎస్టేట్ వ్యాపారులు రాత్రికి రాత్రే ఆక్రమించి రహదారి నిర్మించడంపై విద్యుత్ ఎఇ మధుబాబు సోమవారం ఫిర్యాదు చేశారు. సబ్‌స్టేషన్ పరిధిలోని ఇనప కంచ తొలగించి సిరాస్తి వ్యాపారులు విలువైన భూమిని ఆక్రమించి రహదారి నిర్మించడంపై తగిన చర్య తీసుకుని విద్యుత్ కేంద్రానికి స్థలాన్ని స్వాధీనం చేయాలని తొలగించిన ఇనప కంచె పున: నిర్మించాలని ఫిర్యాదులో పేర్కొన్నారు.

యథేచ్ఛగా మట్టి అక్రమ రవాణా

ప్రజాశక్తి-గుడ్లూరు రూరల్: ఇటీవల కొత్తగా డ్రైవింగ్ నేర్చుకున్న యువకులతో ఈ మట్టి తోలకాలను యథేచ్ఛగా రవాణా చేస్తున్నారు.ఇప్పటికే వేలాది ట్రిప్పులు ప్రభుత్వం కుంటలు, చెరువు నుంచి మట్టిని తీసి గుడ్లూరు విద్యుత్ కార్యాలయం వెనుక నూతనంగా వేస్తున్న వెంచర్‌కు తోలి ఉన్నారు. ఇంకా తోలుతూనే ఉన్నారు. ఏ అధికారి కూడా పట్టించుకోవడం లేదు. ఎందుకో మరి?.... అదేమంటే మట్టి తోలకాలకు అనుమతులు ఉన్నాయని చెబుతున్నారు.... చెరువు ఆయకట్టు రైతుల నష్టాన్ని గుర్తించకుండా, ఇన్ని వేల ట్రక్కులకు ఆ ఉన్నతాధికారులు ఎలా అనుమతులు ఇచ్చారో తెలియాల్సి ఉంది.? ఈ డ్రైవింగ్ లైసెన్స్ లేని నకిలీ డ్రైవర్లు గుడ్లూరు ఇరుకువీధుల్లో వారీ ఇష్టానుసారం ట్రాక్టర్లు నడుపుతున్నారు. ప్రజలు ఈ ట్రాక్టర్ల విచ్చలవిడితనానికి భయపడుతూ ఉన్నారు.

టిడ్కో ఇళ్ల కోసం దరఖాస్తు చేసుకోండి

ప్రజాశక్తి-నెల్లూరు కార్పొరేషన్: నెల్లూరు నగరపాలక సంస్థ పరిధిలో నిర్మించిన టిడ్కో గృహాలను అర్హులైన వారికి అందించేందుకు చర్యలు తీసుకుంటున్నామని, అవసరమైన వారు స్థానిక సచివాలయంలో దరఖాస్తు చేసుకోవాలని కమిషనర్ వై.ఓ నందన్ తెలియజేశారు.ప్రజా సమస్యల పరిష్కార వేదికలో టిడ్కో గృహాల అంశంపై కమిషనర్ మాట్లాడుతూ నగరపాలక సంస్థ పరిధిలో 17,520 గృహ నిర్మాణాలను పూర్తిచేసి అర్హులైన లబ్ధిదారులకు అందిస్తున్నామని తెలిపారు.టిడ్కో గృహాలలో 300 చ.అ వైశాల్యం గల 16,144 గృహాలను అర్హులైన వారికి ఉచితంగా అందజేస్తున్నామని తెలిపారు. 365 చ.అ వైశాల్యం గల విభాగంలో 352 గృహాలు, 430 చ.అ వైశాల్యంతో 1024 నిర్మించామని తెలిపారు.

నిబంధనల ఉల్లంఘిస్తున్న విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలి

ప్రజాశక్తి-నెల్లూరు : సెలవు రోజుల్లో తరగతులు నిర్వహిస్తున్న ప్రయివేట్ కార్పొరేట్ విద్యాసంస్థలపై వెంటనే చర్యలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ డిమాండ్ చేసింది. సోమవారం కలెక్టరేట్ వద్ద జరిగిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ కలెక్టర్‌ను కలిసి సమస్యను వివరించి ప్రభుత్వ నియమనిబంధనలను ఉల్లంఘిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా మీడియాతో ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి వెన్ను నరేంద్ర మాట్లాడుతూ నగరంలోని కార్పొరేట్ ప్రయివేట్ విద్యాసంస్థల పాఠశాలలు కళాశాలలు సెలవు దినాల్లో అక్రమంగా తరగతులు నిర్వహిస్తూ విద్యార్థులను మానసిక ఇబ్బందులకు గురిచేస్తున్నాయన్నారు. ఏవైతే విద్యాసంస్థలు సెలవు దినాల్లో తరగతులు నిర్వహిస్తున్నారు వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని టైమింగ్స్ పాటించే విధంగా చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీగా విద్యార్థుల తరపున కోరుతున్నామన్నారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యులు యగ్నేష్, నాగేంద్ర, నాయకులు మహేశ్వర్, సుమంత్ తదితరులు పాల్గొన్నారు.

రాజుపాలెంను వేరే పంచాయతీలో కలపొద్దు..

ప్రజాశక్తి-ఉలవపాడు: అన్ని విధాలుగా సౌకర్యంగా ఉన్న కొల్లూరుపాడు(కె)రాజుపాలెం గ్రామాన్ని మరో పంచాయతీలో కలపొద్దని కోరుతూ కే.రాజుపాలెం గ్రామస్తులు సోమవారం గ్రీవెన్స్ సెల్ లో మండల పరిషత్ అధికారి బొల్లినేని సురేష్ , తహశీల్దార్ టీ. శ్రీనివాసులకు వేరువేరుగా వినతి పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ మా గ్రామం ఉలవపాడు పంచాయతీ లో ఉంచాలని దానివల్ల మాకు ఎలాంటి అభ్యంతరం లేదని జాతీయ రహదారి పక్కనే ఆ గ్రామం ఉండటం వల్ల ఉలవపాడు వెళ్లడానికి మాకు అన్ని విధాలగా సౌకర్యంగా ఉంటుందని పేర్కొన్నారు.

చెత్త సేకరణపై ఆరా

ప్రజాశక్తి-నెల్లూరు కార్పొరేషన్: నెల్లూరు నగరపాలక సంస్థ కమిషనర్ వై.కో నందన్ పారిశుధ్య నిర్వహణ పనుల పర్యవేక్షణలో భాగంగా స్థానిక టెక్కే మిట్ట, రెడ్ క్రాస్, ఏసి సుబ్బారెడ్డి కూరగాయల మార్కెట్ తదితర ప్రాంతాలలో పర్యటించారు. బహిరంగ ప్రదేశాలలో వ్యర్థాలు వేయకుండా దుకాణదారుల ఒదరికీ హెచ్చరించాలని సూచించారు. చెత్త సేకరణ వాహనాలకు మాత్రమే వ్యర్థాలను అందించేలా ప్రతి ఒక్కరికీ అవగాహన కల్పించాలని సూచించారు. వ్యర్థాల సేకరణ వాహనాలు అన్ని ప్రాంతాలలో క్రమం తప్పకుండా తిరిగేలా పర్యవేక్షించాలని సిబ్బందిని ఆదేశించారు. కార్యక్రమంలో నెల్లూరు నగరపాలక సంస్థ మాజీ మేయర్ భానుశ్రీ, ఇంజినీరింగ్, శానిటేషన్, టౌన్ ప్లానింగ్ విభాగం అధికారులు, వార్డు సచివాలయ కార్యదర్శులు, సిబ్బంది పాల్గొన్నారు.

ఉపాధ్యాయులకు ఎస్ఆర్‌లు అందజేత

ప్రజాశక్తి-మర్రిపాడు : డిఎస్‌సి 2025 ద్వారా నూతనంగా సెలెక్ట్ అయిన ఉపాధ్యాయులకు యుటిఎఫ్ మండల శాఖ మర్రిపాడు ఎంఇఒ తిరుపతయ్య చేతుల మీదుగా ఎస్ఆర్‌లు అందజేసి ఘన స్వాగతం పలికారు. యుటిఎఫ్ మండల శాఖ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు పి.విజయ భాస్కర్ రెడ్డి, కె.సుధాకర్ నూతన ఉపాధ్యాయులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి హెచ్ మోహన్ ప్రసాద్ మాట్లాడుతూ నూతన ఉపాధ్యాయులు ఉత్తమ విద్యా బోధనను అందించి ప్రభుత్వ పాఠశాలలను పరిరక్షించాలని కోరారు. కార్యక్రమంలో యుటిఎఫ్ నాయకులు జివిన్ సాంబశివరెడ్డి, య్య తిరుపాలు, టి వెంగయ్య, ఎస్ సుబ్బరాయుడు, ప్రసాద్, షేక్ రఫీ, ఎస్ వెంకటేశ్వర్లు, పి గురుస్వామి, కె బాల గురువయ్య, పీర్ అహ్మద్, తదితరులు పాల్గొన్నారు.

అనుమతి మేరకే పొగాకు సాగు

ప్రజాశక్తి-మర్రిపాడు : మండలంలోని డిసిపల్లి పొగాకు వేలం కేంద్రంలో 2025-26వంట కాలానికి సంబంధించి పొగాకు పంట అనుమతి మేరకు పండించాలని వేలం నిర్వహణాధికారి జి.రాజశేఖర్ తెలియజేశారు. సోమవారం పొగాకు రైతులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2025-26వంట కాలానికి పొగాకు బోర్డు ఒక్కో బ్యారెన్‌కు 2.90హెక్టార్లు (7.25ఎకరాలు) 3665 కిలోలు పండించడానికి అనుమతించిందని, ప్రతి రైతు పొగాకు బోర్డు ఇచ్చిన పరిమితి లోపు పొగాకు పండించాలన్నారు. ఎక్కువ పొగాకు పండించడం వల్ల డిమాండ్ తగ్గి సరైన ధర రాకపోవచ్చని, బ్యారెన్, పొలాలను ఎక్కువ ధరలకు కౌలుకు తీసుకోకుండా ఖర్చులు తగ్గించుకోవాలన్నారు.

క్రీడలకు స్థలం సర్వే

ప్రజాశక్తి-ముత్తుకూరు : మండల కేంద్రంలో క్రీడాస్థలం అభివృద్ధి పనులకు స్థలం సర్వే కార్యక్రమాన్ని అదాని ఫౌండేషన్ సిఎస్ఆర్ హెడ్ రాజేష్ రంజన్ సోమవారం నిర్వహించారు. ఎంపిడిఒ కార్యాలయం వెనుక వైపు ఉన్న స్థలంలో ఈ సర్వే జరిగింది. మండల టిడిపి అధ్యక్షులు నీలం మల్లికార్జున యాదవ్ సమక్షంలో కొలతలు వేశారు. శరవేగంగా పనులు పూర్తి చేస్తామని ఫౌండేషన్ నిర్వాహకులు తెలియజేశారు. అనంతరం టిడిపి అధ్యక్షులు నీలం మీడియాతో మాట్లాడారు. ఎంఎల్ఎ సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి సహకారంతో క్రీడామైదానం అభివృద్ధి జరుగుతుందన్నారు. అదేవిధంగా ముత్తుకూరు గ్రామ పంచాయతీలో రూ.2కోట్లతో డ్రైనేజీ కాలువల నిర్మాణం చేపట్టే విధంగా అదాని ఫౌండేషన్ సహకారం ఇచ్చినట్లు పేర్కొన్నారు. టిడిపి పట్టణ అధ్యక్షులు బోళీ గంగ శ్రీనివాసు యాదవ్, వార్డు సభ్యులు ఎల్లయ్య, పైనంపురం సర్పంచ్ కావలి విజయ్ కుమార్, పాల్గొన్నారు.

ఐటివి కళాశాల పనులు ప్రారంభం

ప్రజాశక్తి-సంగం : మండలం అమరవాయిడు కండ్రిక ల్యాంకో ఫౌండేషన్ వృద్ధాశ్రమం వద్ద ఉన్న లగడపాటి రామానాయుడు ప్రభుత్వ ఐటివి కళాశాల పనులు ప్రారంభమయ్యాయి. తొలుత కళాశాలలో రహదారి ఏర్పాటు పనులకు టిడిపి మండల అధ్యక్షులు బాజా శ్రీనివాసులురెడ్డి లగడపాటి రామలక్ష్మమ్మతో కలిసి భూమి పూజ కార్యక్రమాన్ని నిర్వహించారు. ముందుగా ఆంజనేయ స్వామి విగ్రహం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం రహదారి పనులకు భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా బాజా శ్రీనివాసులురెడ్డి మాట్లాడుతూ లగడపాటి కుటుంబం ప్రభుత్వ ఐటివి కళాశాలకు బిల్డింగ్‌లు, పొలం ఇవ్వడం అభినందనీయమన్నారు. రాష్ట్ర మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి ప్రభుత్వ ఐటివి కళాశాల పనులు త్వరితగతిన పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటున్నారన్నారు. ఆ దిశగా ముందుగా రహదారి ఏర్పాటుకు రూ.50 లక్షలు మంజూరు చేశారని పేర్కొన్నారు. కార్యక్రమంలో సంగం సాగునీటి సంఘం అధ్యక్షులు షేక్ బాబు, సొసైటీ డైరెక్టర్ పిట్టు పట్టాభిరామిరెడ్డి, టిడిపి నాయకులు గునుపూడి గిరి, టిడిపి ఐటివింగ్ నాయకులు ముత్యాల విజయ చంద్ర, టిడిపి టౌన్ ప్రధాన కార్యదర్శి గంగిశెట్టి సత్యనారాయణ, ఉక్కాల శ్రీనివాసులు, హజరత్ రెడ్డి, రమణయ్య నాయుడు, సూరాయిపాలెం పవన్‌కుమార్, ప్రభాకర్ యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

పూడికతీత పనులు ప్రారంభం

ప్రజాశక్తి-జలదంకి : కావలి కాలవ పరిధిలోని బ్రాహ్మణ కాక మేజర్‌లో పూడికతీత పనులను సోమశిల ప్రాజెక్టు కమిటీ ఉపాధ్యక్షులు పులుగుంట మధుమోహన్ రెడ్డి సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వంలో కాలువల అభివృద్ధికి అప్పటి ప్రభుత్వం నిధులు కేటాయించలేదని, సాగునీరు సజావుగా అందక రైతన్నలు ఎన్నో ఇబ్బందులు పడ్డారన్నారు. బ్రాహ్మణక్రాక మేజర్ గండ్లు పడినా కూడా రైతులే స్వచ్ఛందంగా తాత్కాలిక మరమ్మతులు చేసుకున్నారని గుర్తు చేశారు. డిఇ శరత్, ఎఇ నాగార్జున రెడ్డి, గౌరవరం మేజర్ ప్రెసిడెంట్ భాస్కర్ రెడ్డి, చిన్నక్రాక బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ అధ్యక్షులు పూనూరు భాస్కర్ రెడ్డి, బ్రాహ్మణక్రాక మేజర్ బిట్ వన్ ఉపాధ్యక్షులు గణాది మాధవ, టిసి మెంబర్లు కుంకు ప్రకాష్, తమ్మినేని కొండప నాయుడు, జిర్రా కొండ రెడ్డి, టిడిపి నాయకులు వింత సుబ్బారెడ్డి, పులిగుంట మహేంద్ర రెడ్డి, ఏగూరి రఘు, మారుబోయిన నారాయణ, మాదిరెడ్డి సుబ్బారెడ్డి, రైతులు పాల్గొన్నారు.

బెల్ట్‌షాపులపై చర్యలు

ప్రజాశక్తి-కోవూరు : గ్రామాలు మద్యం మయమవుతున్నాయని, అక్రమ బెల్ట్ షాపులు ఊరూరా విస్తరిస్తూ సామాజిక జీవనాన్ని దెబ్బతీస్తున్నాయని, వాటిని నిలుపుదల చేయాలని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మహిళా విభాగం నాయకులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. సోమవారం మాజీ మంత్రి, పిఎసి సభ్యులు నల్లపరెడ్డి ప్రసన్నకుమార్ రెడ్డి ఆదేశాల మేరకు కోవూరు ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ వద్ద పార్టీ ఆధ్వర్యంలో మహిళలు నిరసన కార్యక్రమం నిర్వహించారు. గ్రామాల్లో బెల్ట్ షాపుల పెరుగుదలపై దర్యాప్తు జరిపి, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని వినతిపత్రంలో పేర్కొన్నారు. కార్యక్రమంలో వైసిపి మహిళా విభాగం ప్రతినిధులు యేడెం లక్ష్మీకుమారి, జెడ్‌పిటిసి శ్రీలత, కుట్ల ఉమా, జ్యోతి, కళ్యాణి, రాజేశ్వరి, పర్వీన్ తదితరులు పాల్గొన్నారు.

హెల్త్ అసిస్టెంట్లను విధుల్లోకి తీసుకోవాలి

ప్రజాశక్తి-కావలి : 1207 జిఒ ప్రకారం 920 మంది హెల్త్ అసిస్టెంట్లను తిరిగి విధుల్లోకి తీసుకోవాలంటూ రాష్ట్ర లోక్‌సత్తా సమన్వయ కమిటీ సభ్యులు ఎంమాలకొండా రెడ్డి ప్రభుత్వాన్ని కోరారు. హెల్త్ అసిస్టెంట్లుగా 22 ఏళ్లుగా పని చేస్తున్న వారిని మళ్లీ విధుల్లోకి తీసుకోవాలని రాష్ట్ర వైద్య, ఆరోగ్యశాఖ కుటుంబ సంక్షేమ శాఖ ముఖ్య కార్యదర్శి సౌరబ్ గౌర్‌ను అమరావతిలోని రాష్ట్ర సచివాలయంలో సోమవారం కలసి, విజ్ఞాపన పత్రం అందించారు. ఈ కేసు సుప్రీంకోర్టులో ఫైనల్ ఇయర్ జరుగుతుందని, రాష్ట్ర ప్రభుత్వం పెండింగ్‌లో ఉన్న హెల్త్ అసిస్టెంట్లను విధుల్లోకి చేర్చుకోవాలని కోరారు. కార్యక్రమంలో కావలి అభ్యుదయ రైతు జెట్టి భాస్కర్ రెడ్డి, అలాగే రాష్ట్ర హెల్త్ అసిస్టెంట్ ఎంప్లాయిస్ అసోసియేషన్ నేతలు పాల్గొన్నారు.

జిఎస్‌టి రసీదులు తప్పనిసరి

ప్రజాశక్తి-కావలి : ప్రతిఒక్కరూ జిఎస్‌టి రసీదులు తప్పనిసరిగా తీసుకొని దేశ అభివృద్ధికి దోహదపడగలరని కావలి డివిజన్ సహాయ బిసి సంక్షేమశాఖ అధికారి వి.అరుణమ్మ సూచించారు. సోమవారం స్థానిక సహాయ బిసి సంక్షేమశాఖ కార్యాలయంలో జిఎస్‌టిపై అవగాహన సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఎబిసిడబ్ల్యుఒ అరుణమ్మ మాట్లాడుతూ జిఎస్‌టి ఆవశ్యకత, దానివల్ల కలిగే ప్రయోజనాలను వివరించారు. జిఎస్‌టిపై ప్రతిఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని అరుణమ్మ సూచించారు. కార్యక్రమంలో వి.బి.హెచ్.ఎస్. ఉపాధ్యాయులు సి.హెచ్. బ్రహ్మయ్య, వసతి గృహ సంక్షేమ అధికారులు పాల్గొన్నారు.

రెండు కుటుంబాలకు 'సంయుక్త' అండ

ప్రజాశక్తి-కావలి : ఇటీవల తుఫాన్ నగర్ జంగాల కాలనీలో అగ్ని ప్రమాద కారణంగా ఇల్లు కాలిపోయి కట్టుబట్టలతో రోడ్డున పడ్డ తిరుపతి. వెంకటాద్రి-పద్మజలకు సంయుక్త సేవా సంస్థ సభ్యుల సహకారంతో బియ్యం, నిత్యావసర వస్తువుల, కూరగాయలు, నూతన వస్త్రాలు అందజేశారు. అలాగే తుఫాన్ నగర్ కొత్త శివాలయం వెనుక రోడ్డు పక్కన పూరిగుడిసె వేసుకొని జీవనం సాగిస్తున్న ప్రమాద బాధితుడు దివ్యాంగుడు గోచిపాతల. శ్రీనివాసులు ఇల్లు పూర్తిగా పాడైపోయి, వర్షం నీరు అంతా లోనికి వచ్చి ఇబ్బంది పడుతున్న సందర్భంగా సంయుక్త సేవాసంస్థ సభ్యులు ఎం.ఎస్.ఐ. మార్టూరు పరమేశ్వరి సహకారంతో రూ.2400 విలువైన పట్టను అందజేశారు. కావలి నియోజకవర్గం పి4 కోఆర్డినేటర్ గుండెమడుగుల సత్యానంద్, పి4 యూనిట్ సభ్యులు రవితేజ, సంయుక్త సంస్థ సీనియర్ సభ్యులు ఎం.వి. ఎన్.ప్రసాదరావు, వ్యవస్థాపక అధ్యక్షుడు సురేంద్ర పాల్గొని అందజేశారు.

జిఎస్‌టిపై అవగాహన

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ : కేంద్ర ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టి జిఎస్‌టి నిబంధనలపై, తగ్గిన ధరలపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు ఆత్మకూరు అసిస్టెంట్ లేబర్ అధికారి రమేష్ నాయుడు ఆధ్వర్యంలో సోమవారం పట్టణంలో స్కూటర్ ర్యాలీ నిర్వహించారు. మున్సిపల్ కమిషనర్ గంగా ప్రసాద్ ఈ కార్యక్రమానికి హాజరై ర్యాలీని ప్రారంభించారు. ర్యాలీ ఆర్‌టిసి డిపో నుండి మున్సిపల్ బస్టాండ్ వరకు సాగింది. ఈ మేరకు వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో పట్టణంలోని పలు వాహన షోరూంల వాహన మెకానిక్‌ల, ప్రజలు పాల్గొన్నారు.

ఆర్థికసాయం అందించాలని సిపిఎం వినతి

ఆర్‌డిఒకు వినతి ఇస్తున్న సిపిఎం నాయకులు

ప్రజాశక్తి ఆత్మకూరు అర్బన్

నెల్లూరు – ముంబై జాతీయ రహదారి సంగం మండలం పెరమన వద్ద ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన వారి కుటుంబాలకు వెంటనే ఆర్థికసాయం అందించాలని సిపిఎం పట్టణ కార్యదర్శి కొప్పోలు దేవిడ్ రాజు, సిపిఎం నాయకులు డిమాండ్ చేశారు. సోమవారం గ్రీవెన్స్ డే సందర్భంగా ఆర్‌డిఒ బి.పావనిని కలిసి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా దేవిడ్‌రాజు మీడియాతో మాట్లాడుతూ రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన కుటుంబాలకు ప్రభుత్వం ప్రకటించిన ఆర్థికసాయం వెంటనే ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రమాదం జరిగి నెల కావస్తున్నా ప్రభుత్వం ఇంకా ఆర్థికసాయం అందించకపోవడం విచారకరమని పేర్కొన్నారు. ప్రమాదానికి కారణమైన మిగతా వారిని కూడా అరెస్టు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఇంత భయంకరమైన యాక్సిడెంట్లు జరిగి ప్రజల ప్రాణాలు పోతుంటే నేటికీ.. ఇసుక అక్రమ తరలింపు అధిక లోడుతో యధేచ్ఛగా ఇసుక తోలకం డివిజన్లో జరుగుతూనే ఉన్నాయన్నారు. హైవే దగ్గర బ్రాంది షాపులు తొలగింపు నియంత్రణ లేదన్నారు. నాటి ప్రమాదంలో నమోదైన ఎఫ్ఐఆర్‌లో నిందితులను నేటికి అరెస్టు చేయలేదు ఇప్పుడు ఏదేచ్ఛగా జరుగుతున్న అక్రమ ఇసుక ట్రిప్పర్ల ద్వారా ఇసుక తరలింపును నియంత్రించకపోతే మళ్లీ ప్రమాదాలు జరిగే అవకాశాలు ఉన్నాయని తెలిపారు. వెంటనే ఇసుక అక్రమ రవాణాను నియంత్రించాలని, హైవే బ్రాంది షాపులను తొలగించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సిపిఎం నాయకులు ఆత్మకూరు నాగయ్య, ఆజాద్ నాయకులు ఎస్వేని, యు.నరసింహులు, సుమతి, పద్మ, తదితరులు పాల్గొన్నారు.

టిడ్కో గృహాల వద్ద వేస్ట్ పౌడర్‌ను ఆపాలి

వినతిపత్రం అందజేస్తున్న టిడ్కో వాసులు

ప్రజాశక్తి-కావలి

కావలి పట్టణం టిడ్కో గృహాలలో నివాసం ఉంటున్న ప్రజలు అక్కడ తోలుతున్న కంపెనీలలో ఉన్న వేస్ట్ ప్లాస్టిక్ పౌడర్‌ను ఆపాలని కోరుతూ సోమవారం ఆర్‌డిఒ ఎం.సన్నీవంశీ కృష్ణకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సుమారు పది రోజుల నుండి రాత్రింబవళ్లు లారీలతో వేస్ట్ ప్లాస్టిక్ పౌడరను ఇక్కడ తోలుతున్నారని, ఇది చాలా ఇబ్బందికరమైనదని, వాసన వస్తున్నదని ఇనుప సీలలు, గాజు పెంకులు ఇతర ప్రమాదకైనవైన వస్తువులు ఉంటున్నాయని ఇంటిలో నుండి కాలు బయటపెట్టే పరిస్థితి లేదని వారు వాపోయారు. బట్టలు ఆరేసుకునేందుకు కూడా వీలులేదని,కాలు పెడితే ప్రమాదంగా ఉన్నదని, ఇలాంటి వేస్ట్‌ను తోలి, ప్రజలను ఇబ్బందులకు గురి చేయడం అధికారులకు ఎంతవరకు న్యాయమా అని తోలవద్దని చెబుతున్న వినకుండా తొలుత, ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఇది ఎక్కడ న్యాయమని ప్రశ్నించారు. ఇలాంటి వేస్ట్ పౌడర్ ను తోలడం ఎక్కడైనా ఉన్నదా.. అని ఇప్పటికైనా అధికారులు దానిని ఆపాలని కోరారు. సిపిఎం పట్టణ కార్యదర్శి పి.పెంచలయ్య మద్దతు తెలియజేసి మాట్లాడుతూ నెలకొని ఉన్న సమస్యలను పరిష్కరించాలని, ప్రజలు ఇబ్బంది పెట్టే విధంగా ఇలాంటి వేస్ట్ ప్లాస్టిక్ పౌడర్ తోలడం ఏ మంచి పద్దతి కాదన్నారు. టిడ్కో ఇళ్ల చుట్టూ కాంపౌండ్ వాల్ నిర్మించాలని, డ్రైనేజీ సక్రమంగా ఏర్పాటు చేయాలని, ఖాళీగా ఉన్న వందలది ఇళ్ల లబ్దిదారులకు ఇవ్వాలని. వీటిలోట్లు, ఇంకా మరికొన్ని సమస్యలు పరిష్కరించకుండా సంబంధిత అధికారులు కాలయాపన చేస్తున్నారన్నారు. అక్కడ నెలకొని ఉన్న సమస్యలను పరిష్కరించాలని సమస్యలను పరిష్కరించకపోతే ప్రజలతో ఆందోళన చేపడతామని అధికారులను హెచ్చరించారు. కార్యక్రమంలో సిపిఎం నాయకులు జి మధుసూదనరావు, వై.కృష్ణమోహన్ ఎస్.కే.ఖాదర్ భాషా, శ్యామల, విమల కుమారి, రమాదేవి, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

బిఎంఆర్ వాటర్ ప్లాంట్‌కు మరమ్మతులు

- ప్రజాశక్తి వార్తకు స్పందన

ప్రజాశక్తి-బిట్రగుంట

బోగోలు మండలం విశ్వనాథరావుపేట పంచాయతీ, ఇబ్రహీంపేట, తిప్ప జాతీయ రహదారి పక్కన ఉన్న రాజ్యసభ సభ్యుడు బీద మస్తాన్ చారిటబుల్ ట్రస్ట్ తో ప్రజల దాహార్తిని తీర్చేందుకు ఏర్పాటు చేసిన ఉచిత వాటర్ ప్లాంట్ మోటార్లు చెడిపోయి ఉన్నాయని ఆల్ ఇండియా హ్యూమన్ రైట్స్ జిల్లా సెక్రెటరీ భక్తుల రవిచంద్ర రాజ్యసభ సభ్యుడు బీద మస్తాన్ రావుకు ఇచ్చిన అర్జీకి పై రాసిన వార్తకు స్పందన వచ్చింది. రాజ్యసభ సభ్యుడు మస్తాన్ రావు సూచనలతో సోమవారం వాటర్ ప్లాంట్ పంపులను రిపేర్ చేశారు. ఈ సందర్భంగా భక్తుల రవిచంద్ర, బి.ఎం.ఆర్ యువసేన అధ్యక్షుడు సమ్మియుల్ల, గ్రామస్తులు బీద మస్తాన్‌రావుకు కృతజ్ఞతలు తెలిపారు.

ఆక్రమణలో పొలం..

- ఆర్‌డిఒను ఆశ్రయించిన బాధితులు

ప్రజాశక్తి ఆత్మకూరు అర్బన్

కాగితాలున్నా.. పొలం ఆక్రమించి దౌర్జన్యం చేస్తున్నా రని సోమవారం బాధితులు ఆర్‌డిఒను ఆశ్రయించారు. ఈ మేరకు బాధితులు తమ గోడును ఆర్‌డిఒకు వినిపించారు. అనంత సాగరం మండలం, మినగల్లు పంచాయతీ, వెంకటరెడ్డి పల్లి గ్రామంలో నివసిస్తున్న బొజ్జా నాగమ్మ పేరుమీద మూడు ఎకరాల పొలం గవర్నమెంట్ ఇస్తే సాగు చేసుకుంటూ పంట పండించుకుంటు న్నారు. ఈ మధ్యకాలంలో భూమిని సాగు చేసుకునే సమయంలో వాళ్లనూ మొద్దు చిన పెంచలయ్య అడ్డగిస్తూ భయబ్రాంతులకు గురి చేస్తున్నాడు. రెవెన్యూ అధికారులు వచ్చి నీ దగ్గర కాగితాల్లో ఉన్నాయా ఎందుకు వాళ్ళని అడిగి ఇస్తున్నావు అని అడిగితే మొద్దు చిన్న పెంచలయ్య అనే వ్యక్తి మా దగ్గర ఎటువంటి కాగితాలు లేవు కానీ ఆక్రమిస్తాం ఏం చేసుకుంటారో చేసుకోండి అంటూ రెవెన్యూ అధికారులను భూమి ఉన్న రైతులను, బెదిరిస్తున్నాడు. వీరికి స్థానిక విఆర్ఒ అండ లభించడంతో వీరి వద్ద ఎటువంటి కాగితాలు లేకున్నను పొలం ఆక్రమించుకునేందుకు ప్రయత్నిస్తూ దౌర్జన్యానికి దిగుతున్నారని తమకు రక్షణ కల్పించి న్యాయం చేయాలంటూ బొజ్జా పెంచలయ్య కుటుంబం ఆత్మకూరు ఆర్‌డిఒ పావని ఆశ్రయించారు. వీరు ఇచ్చిన అర్జీని పరిశీలించిన ఆర్‌డిఒ బి.పావని తమ వద్ద ఉన్నా రికార్డుల ప్రకారము పొలం బొజ్జ నాగమ్మ పేరిట ఉందని అందువల్ల దానిపై మీదే పూర్తి హక్కు మీకే ఉందని మీ పొలంలోకి వేరే ఎవరైనా వచ్చి కూడా అది చెల్లదని ఈ విషయంలో మీకు రికార్డు పరంగా కాగితాలు అందించి, పోలీస్ ప్రొటెక్షన్‌కు లెటర్ ఇస్తామని హామీ ఇచ్చారు. మీ పొలంలోకి ఇతరులు ఎవరైనా వస్తే వారిపై మీరు పోలీసులకు ఫిర్యాదు చేయమని సూచించారు. సొంత పొలం అయి ఉండి కూడా తమపై ఏ సంబంధం లేని వారు గొడవలకు ప్రయత్నిస్తున్న వారిపై తమకు రక్షణ కల్పించాలని బాధితులు ఆర్‌డిఒకు విజ్ఞప్తి చేశారు.

కౌలురైతుల సమస్యలు పరిష్కరించాలి

ప్రజాశక్తి-కోవూరు : రాష్ట్ర ప్రభుత్వం నూతన కౌలు చట్టం తెస్తామని ఎన్నికల ముందు హామీ ఇచ్చిందని కౌలురైతుల సమస్యలు పరిష్కరించాలని ఆంధ్రప్రదేశ్ కౌలు రైతుల సంఘం జిల్లా కార్యదర్శి తుళ్లూరు గోపాల్ అన్నారు. రైతు సమస్యలను పరిష్కరించాలని కోరుతూ రైతుల సంఘం నాయకులు కోవూరు తహశీల్దారుకు పలుసమస్యలను వివరించారు. అనంతరం అయన విలేకరులతో మాట్లాడారు. పాత చట్టం దుర్మార్గమైనదని ఆ లోపాలను సవరిస్తామని తాము అధికారంలోకి రాగానే భూ యజమాని సంతకంతో సంబంధం లేకుండా గ్రామ సభల ద్వారా కౌలు రైతులకు గుర్తింపు కార్డులు ఇస్తామని హామీ ఇచ్చిందన్నారు. పాతచట్టాన్ని రద్దు చేసి కొత్తచట్టాన్ని తెస్తున్నామని అసెంబ్లీలో వ్యవసాయ శాఖ మంత్రి ప్రకటించారు. ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 18 నెలలు దాటిన ముసాయిదా చట్టాన్ని అసెంబ్లీలో పెట్టి ఇంతవరకు ఆమోదించలేదన్నారు. కౌలురైతుల కష్టాలు కొనసాగుతూనే ఉన్నాయన్నారు. కులాలతో సంబంధం లేకుండా ప్రతి భూమి లేని కౌలు రైతుకు పెట్టుబడి సహాయం ఒకే విడత రూ.20వేలు ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామన్నారు. కార్యక్రమంలో గండవరపు శేషయ్య, బుజ్జియ్య, ఖాదరమస్తాన్, మోహన్‌రావ్, చిట్టిబాబు, రామచ్రదయ్య పాల్గొన్నారు.

పద్మనాభరెడ్డి నేత్రదానం

ప్రజాశక్తి-కావలి : కావలి పట్టణం వైకుంఠపురంకు చెందిన పాలవల్లి పద్మనాభ రెడ్డి (58) ఆదివారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో మరణించారు. ఆయన నేత్రాలను మాజీ శాసనసభ్యులు కాటంరెడ్డి విష్ణువర్ధన్ రెడ్డి సహకారంతో, జిల్లా ఇండియన్ రెడ్‌క్రాస్ పాలక మండలి సభ్యులు కలికి శ్రీహరి రెడ్డి, కావలి రెడ్‌క్రాస్ సభ్యులు గోసల గోపాల్ రెడ్డి ప్రేరణతో, భార్య పాలవల్లి మాధవి, కుమార్తెలు లిఖిత, తనుజ అంగీకారంతో పద్మనాభ రెడ్డి నేత్రాలను నెల్లూరు ప్రభుత్వ ఆసుపత్రికి దానం చేశారు. పద్మనాభరెడ్డి కార్నియాలను ఎల్‌వి ప్రసాద్ ఐ హాస్పిటల్ టెక్నీషియన్ సునీల్ సేకరించారు. నేత్రదాత కుటుంబసభ్యులకు కావలి రెడ్‌క్రాస్ నేత్రదాన విభాగం కన్వీనర్ ఇలింద్ర శ్రీవాణి కృతజ్ఞతలు తెలిపారు. ఇది కావలి రెడ్‌క్రాస్ ద్వారా జరిగిన 150వ నేత్రదానమని రెడ్ క్రాస్ ప్రతినిధులు డి రవిప్రకాష్, కె.హరినారపరెడ్డి తెలిపారు.

మున్సిపల్ కమిషనర్‌కు సన్మానం

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

కమిషనర్‌ను సన్మానిస్తున్న కౌన్సిలర్లు

ఆత్మకూరు మున్సిపాలిటీకి ఉత్తమ మున్సిపాలిటీగా రాష్ట్ర అవార్డు లభించడంతో అవార్డు అందుకున్న ఆత్మకూరు మున్సిపల్ కమిషనర్ గంగా ప్రసాద్‌ను ఆత్మకూరు 9వ వార్డు కౌన్సిలర్, టిడిపి పట్టణ మహిళా అధ్యక్షురాలు కొప్పోలు. రామాదేవి ఆధ్వర్యంలో సోమవారం పట్టణ ఇతర కౌన్సిలర్లు కూటమి ప్రభుత్వ నేతలు ఘనంగా సన్మానించారు. ఆత్మకూరుకు ఉత్తమ మున్సిపాలిటీ అవార్డు అందించిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు పూర్తి సహకారం అందించిన మంత్రి ఆనం రామనారాయణ రెడ్డికి ధన్యవాదాలు తెలుపుతున్నట్లు అలాగే ఉత్తమ మున్సిపాలిటీగా అవార్డు లభించేందుకు కమిషనర్ ఆధ్వర్యంలో మున్సిపల్ అన్ని శాఖల సిబ్బంది ఎంతో శ్రమించి ఆత్మకూరుకు ఈ అవార్డు లభించడం ఇది ఆత్మకూరు పట్టణ ప్రజలకు లభించిన పురస్కారంగా భావిస్తున్నామని వక్తులు ప్రసంశించారు. ఈ సందర్భంగా పట్టణ 9వ వార్డు కౌన్సిలర్, తెలుగుదేశం మహిళా అధ్యక్షురాలు కొప్పోలు. రమాదేవి ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. మున్సిపల్ కమిషనర్‌తో భారీ కేక కట్ చేయించారు. సన్మాన కార్యక్రమంలో పట్టణ కౌన్సిలర్లు సురా భాస్కర్ రెడ్డి, పొడమేకల పెంచలయ్య, మహబూబ్ బాషా, కూటమి నేతలైన బిజెపి కుడుముల సుధాకర్ రెడ్డి పట్టణ బిజెపి అధ్యక్షులు నున్న సంతోష్ కుమార్, టిడిపి నేతలు రాష్ట్ర మహిళా నాయకురాలు పులిమి.శైలజ రెడ్డి వెంకట సుబ్బానాయుడు, సురేష్ బాబు, కోప్పోలు చిన్నపరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఎరువుల దుకాణాల్లో తనిఖీలు

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ : మండలంలోని ఎరువులు, పురగు మందులు, విత్తన దుకాణాలను సోమవారం జిల్లా వనరుల కేంద్రం సహాయ వ్యవసాయ సంచాలకులు వి.దేవసేనమ్మ తనిఖీలు చేశారు. సరైన పత్రాలు లేని రూ.34,400 విలువైన కలిగిన స్టాక్ విక్రయాలను నిలుపుదల చేసినట్లు ఎడిఎ తెలిపారు. యూరియా, ఎరువులను ఎంఆర్‌పి ధరల కన్నా ఎక్కువ రేటుకు విక్రయిస్తే లైసెన్సులు రద్దు చేస్తామన్నారు. ఆమెతోపాటు మండల వ్యవసాయాధికారి కె.కిషోర్ బాబు ఉన్నారు.

ప్రజాశక్తి-ఉదయగిరి : రైతులకు అవసరమగు వ్యవసాయ రసాయనిక ఎరువు మందులను అధిక ధరలకు అమ్మితే కఠిన చర్యలు తప్పవని కావలి సహాయ వ్యవసాయ సంచాలకులు నాగరాజు తెలిపారు. ఈ సందర్భంగా సోమవారం స్థానిక ఎరువుల దుకాణాలను ఆయన తనిఖీ చేశారు. షాపుల్లో జి.ఎస్.టి.లో గోడౌన్ పేరు లేని లైసెన్స్ ఉన్న షాపులకు స్టాప్ సేల్స్ ఇవ్వడానికి బాలాజీ ఎరువుల షాపును తనిఖీ చేసి 1,59,500 విలువ కలిగిన విత్తనాలకు స్టాఫ్ సేల్స్‌ను పరిశీలించి ఇచ్చారు. సహాయ వ్యవసాయ సంచాలకులు చెన్నారెడ్డి, మండల వ్యవసాయ అధికారి పి.విజయభాస్కర్ పాల్గొన్నారు.

ప్రజాశక్తి-ముత్తుకూరు : ఎరువులు, పురుగు మందులు, విత్తనాలను అధిక ధరలకు అమ్మితే శాఖ పరమైన చర్యలు తీసుకుంటామని నెల్లూరు సబ్ డివిజన్ సహాయ వ్యవసాయ శాఖ సంచాలకులు శ్రీదేవి వ్యాపారస్తులను హెచ్చరించారు. సోమవారం స్థానిక అగ్రికల్చర్ ఆఫీసర్ జోత్స్న రాణితో కలసి మండలంలోని లైసెన్స్ కలిగిన దుకాణాలను, సొసైటీ కేంద్రాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా రికార్డులు పరిశీలించారు. కార్యక్రమంలో వ్యవసాయ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

అనధికార చేపల గుంతలపై చర్యలు తీసుకోవాలి

ప్రజాశక్తి-సంగం : మండలం తరుణ వాయి, వంగల్లు గ్రామాలలో అనధికార చేపల గుంతలు ఏర్పాటు చేసుకునేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయని గుంతలు ఏర్పాటు చేయకుండా చర్యలు తీసుకోవాలని తహశీల్దార్ కార్యాలయం వద్ద రైతులు ఆందోళన చేపట్టారు. చేపల గుంతలను తొలగించాలని నినాదాలు చేశారు. అనంతరం తహశీల్దార్ సోమ్లా నాయక్‌కు వినతిపత్రం అందజేశారు. చేపల గుంతల వల్ల వరి సాగుచేసుకునే రైతులంతా తీవ్రంగా నష్టపోతామని వాపోయారు. గ్రామంలో గ్రామ సభలను నిర్వహించి అందరి సమ్మతితోనే చేపల గుంతలకు అనుమతులు ఇవ్వాలా వద్దా అని నిర్ణయం తీసుకుంటామని తహశీల్దార్ రైతులకు హామీ ఇచ్చారు. కార్యక్రమంలో రైతులు పాల్గొన్నారు.

18న రైతులకు శిక్షణ

ప్రజాశక్తి-మర్రిపాడు : ఆచార్య ఎన్.జి.రంగా వ్యవసాయ విశ్వ విద్యాలయం, కృషి విజ్ఞాన కేంద్రంలోవర్మీ కంపోస్టు తయారీపై అక్టోబర్ 18న యువతకు, రైతులకు శిక్షణా కార్యక్రమం నిర్వహించనున్నట్లు కెవికె సమన్వయకర్త డాక్టర్ జి.లలిత శివజ్యోతి తెలిపారు. ఈ శిక్షణలో వర్మీ కంపోస్టు తయారీకి అనువైన వానపాములు, కంపోస్టు తయారు చేయడానికి కావాల్సిన పదార్థాలు, కంపోస్టు షెడ్లు, బెడ్లు ఏర్పరుచుకునే విధానాల పైన రైతులకు శిక్షణ ఉంటుందన్నారు. ఆసక్తిగల రైతులు ఈ శిక్షణకు హాజరుకావాలని కోరారు. రైతులకు ఏమైనా సందేహాలు ఉంటే ఫోన్ 7981644675 నెంబరును సంప్రదించాలన్నారు.

సిజెఐపై దాడి దారుణం

ప్రజాశక్తి-కావలి : భారత ప్రధాన న్యాయమూర్తి బి.ఆర్.గవాయ్‌పై బూటు విసిరి, అవమానించడం దారుణం అని దళిత సంఘర్షణ సమితి జిల్లా అధ్యక్షులు ఎస్.మల్లి పేర్కొన్నారు. సోమవారం గ్రీవెన్స్ డే సందర్భంగా దళితులు నిరసన తెలియజేసి ఆర్‌డిఒ ఎం.సన్నీవంశీకృష్ణకి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా దళిత సంఘర్షణ సమితి జిల్లా అధ్యక్షులు ఎస్.మల్లి మాట్లాడుతూ భారతదేశ 145కోట్ల మంది ప్రజలను, న్యాయవ్యవస్థను అవమానించడమే అని నిందితుడిపై కఠినమైన చర్యతీసుకొని న్యాయవ్యవస్థతో ముడిపెట్టకుండా సాగతీత కార్యక్రమాలు చేయకుండా, న్యాయమూర్తులకు కూడా రక్షణలేదని ప్రజలు భావించాల్సి ఉందన్నారు. దళితుడైన బి.ఆర్.గవాయ్‌పై దాడిని అందరు ఖండించాలని తెలిపారు. జరుగుమల్లి, విజయరత్నం, నెల్లూరు కొండమ్మ, వాసు, లక్ష్మి నర్సు, తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలలో ఎంఇఒ సందర్శన

ప్రజాశక్తి-ఉదయగిరి : మండల పరిధిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల గడ్డంవారిపల్లి పాఠశాలను మండల విద్యాశాఖ అధికారి టి.శ్రీనివాసులు సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన నూతనంగా విధులలో చేరిన ఉపాధ్యాయులను పరిచయం చేసుకుంటూ పాఠశాలలో తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి తెలిపారు. అనంతరం ఎఫ్ఎ-2 పరీక్షలను పరిశీలిస్తూ సమయపాలన పాటిస్తూ పరీక్షలను పకడ్బంధీగా జరపాలని ప్రధానోపాధ్యాయులు జి.మాలకొండయ్య తెలిపారు. వెనకబడిన విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహించాలని నూతనంగా విధుల్లో చేరిన ఉపాధ్యాయులు మండల విద్యాశాఖ అధికారి చేతుల మీదుగా విద్యార్థులకు స్వీట్స్ పంపిణీ చేశారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు జి.మాలకొండయ్య, ఉపాధ్యాయినీ పాధ్యాయులు పాల్గొన్నారు.

ఎస్ఐ ఆకస్మిక తనిఖీలు

ప్రజాశక్తి-సంగం : సంగంలో ఎస్ఐ రాజేష్ లైసెన్స్ కలిగిన క్రాకర్స్ యజమానుల దుకాణాలను ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. దుకాణాలలో క్రాకర్స్ నిల్వలు ఉన్నాయా లేదా అని పరిశీలించారు. క్రాకర్స్ షాపులు ఏర్పాటు చేసుకొనుటకు తీసుకోవాల్సిన అనుమతులు, ప్రభుత్వ నియమ నిబంధనలు గురించి వారికి అవగాహన కల్పించారు. అనంతరం క్రాకర్స్ షాపులు ఏర్పాటు చేసే ప్రదేశాన్ని పరిశీలించి షాపులు ఏర్పాటు చేసిన సమయంలో వాహనాలు నిలపరాదని ఆటో డ్రైవర్లకు పలు సూచనలు చేశారు. క్రాకర్స్ దుకాణాదారులు ప్రభుత్వ నియమ నిబంధనలు పాటించాలని, లేకుంటే శిక్షార్హులు అవుతారన్నారు.

రోడ్డు ప్రమాదంలో ఇద్దరు దుర్మరణం

ప్రజాశక్తి-కోవూరు : కిసాన్ నగర్ సమీపంలోని జాతీయ రహదారిపై సోమవారం ఉదయం సుమారు 7 గంటల ప్రాంతంలో జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో కోవూరు ప్రాంతానికి చెందిన ఇద్దరు యువకులు మృతి చెందిన ఘటన చోటుచేసుకుంది. వివరాల ప్రకారం.. కోవూరు ఇంద్రలోక్ అవెన్యూ ప్రాంతానికి చెందిన షేక్ మన్సూర్ (27), డ్రైవర్ పుచ్చలపల్లి సురేష్ రెడ్డిలు లైలాండ్ దోస్త్ వ్యాన్‌లో నెల్లూరు వైపు ప్రయాణిస్తుండగా, ముందు వెళ్తున్న లారీని ఢీకొట్టారు. ఢీకొన్న దెబ్బకు వాహనం పూర్తిగా ధ్వంసమై, ఇద్దరూ అక్కడికక్కడే మృతి చెందారు. ఈ విషాద ఘటనతో కోవూరు ప్రాంతంలో దిగ్భ్రాంతి, విషాదం అలుముకుంది.

చదివిన స్కూల్లోనే ఉపాధ్యాయులుగా..

ప్రజాశక్తి-ఉదయగిరి : చదివిన స్కూల్లోనే ఉపాధ్యాయులుగా రావడం చాలా సంతోషంగా ఉందని మెగా డిఎస్‌సి ద్వారా ఈ అవకాశాన్ని కల్పించిన రాష్ట్ర ప్రభుత్వానికి రాష్ట్ర విద్యాశాఖ మంత్రికి నూతన ఉపాధ్యాయులు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం ఉదయగిరి మండలంలో 34 మంది నూతన మెగా డిఎస్‌సి 2025 ఎంపిక కాగా అందులో 17మంది ఉదయగిరికి చెందినవారు చదువుకున్న హైస్కూల్లో ఉపాధ్యాయులుగా రావడంపై సంతోషం వ్యక్తం చేశారు. 15 మంది హైస్కూల్ ఉపాధ్యాయులుగా ఇద్దరు బిసి కాలనీ ఉర్దూ, తెలుగు స్కూల్లో సోమవారం బాధ్యతలు చేపట్టారు. అలాగే బిజ్జంపల్లిలో నలుగురు గడ్డంవారిపల్లి ముగ్గురు ఉపాధ్యాయులు, వెంగళరావు నగర్ ఇద్దరు ఉపాధ్యాయులు గండిపాలెం గుండుపల్లి మాలకొండయ్య ఇద్దరు ఉపాధ్యాయులు, జి చెరువుపల్లి, దుంపవారిపల్లి అప్పసముద్రం కృష్ణంపల్లి, ఆర్లపడియ దాసరపల్లి ఒక్కొక్క ఉపాధ్యాయులు బాధ్యతలు చేపట్టారన్నారు. ఈ సందర్భంగా ఎంఇఒలు తోట శ్రీనివాసులు, టి.వెంకటేశ్వర్లు వారికి శుభాకాంక్షలు తెలిపి వారితో కార్యాలయంలో సమీక్ష సమావేశం నిర్వహించి విద్యా విధానంలో విద్యార్థులతో కలిసి ఉండి విద్య బోధనం చేసేలా పలు సూచనలు చేసి జిల్లాలో మొదటి స్థానంలో ఉదయగిరి విద్యార్థినీ విద్యార్థులు నిలిచేలా విద్య అందించాలని సూచించారు. కార్యక్రమంలో సీనియర్ ఉపాధ్యాయులు చంద్రశేఖర్, ఖాదర్ భాషా, నూతన ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ప్లాట్‌ఫారం ఏర్పాటు చేయాలి

ప్రజాశక్తి-బిట్రగుంట : రామస్వామి పాలెం శ్మశాన వాటికలో ఉన్న చేతి పంపు బోరింగ్‌కు ప్లాట్‌ఫారం ఏర్పాటు చేయాలని ఆల్ ఇండియా హ్యూమన్ రైట్స్ జిల్లా జాయింట్ సెక్రెటరీ బత్తుల రవిచంద్ర పేర్కొన్నారు. గ్రీవెన్స్ డే సందర్భంగా సోమవారం శ్మశాన వాటిక మరమ్మతుల సమస్యలపై ఎంపిడిఒ సుబ్రహ్మణ్యంకు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా బత్తుల రవిచంద్ర మాట్లాడుతూ విశ్వనాథరావుపేట పంచాయతీ, రామస్వామి పాలెం గ్రామంలో ఉన్న శ్మశాన వాటికలో ఉన్న ముళ్ళ పొదలను తొలగించాలని, కర్మ కృతుల సమయంలో స్త్రీలు స్నానం చేసుకోవడానికి ఇబ్బందిగా ఉందని, అక్కడ రూములో ఏర్పాటు చేయాలని మండల అధికారి వినతిపత్రం అందజేశామని తెలిపారు. కార్యక్రమంలో నీలం సుబ్రహ్మణ, సన్యాసి శివకుమార్ పాల్గొన్నారు.

కౌలు రైతులకు కార్డులివ్వాలి

ప్రజాశక్తి-ఎఎస్‌పేట : మండలంలో సుమారు 850 మంది కౌలు రైతులు ఉండగా వారిలో కేవలం 200 మందికి మాత్రమే కౌలు రైతు కార్డులను మంజూరు చేశారని మిగతా 650 మంది కూడా త్వరితగతున కార్డులను మంజూరు చేసి, వారికి బ్యాంకు రుణాలను ఇప్పించాల్సిందిగా కలెక్టర్ ఆదేశించారు. స్థానిక తహశీల్దారు కార్యాలయంలో సోమవారం నెల్లూరు జిల్లా కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్ మండల అధికారులతో మాట్లాడారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో డిప్యూటీ తహశీల్దార్ వెంకటేశ్వరరావు, ఎంపిడిఒ పి.ప్రసన్నకుమారి, ఎన్‌ఆర్ఇజిఎస్ ఎపిఒ శ్రీనివాసరావు, ఇరిగేషన్, ఆర్డబ్ల్యుఎస్, అగ్రికల్చర్ ఆఫీసర్ సురేష్ బాబు, ఐసిడిఎస్ సూపర్వైజర్ శ్రీదేవి, తదితర అధికారులు పాల్గొన్నారు.

మహారాజశ్రీ కందుకూరు సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

I.A.No. 463/2022
O.S.NO. 140/2018

కాకుమని తిరుపతయ్య .... పిటిషనరు /వాది
వర్సెస్
1.కాకుమని లక్ష్మయ్య (డైడ్) & వగైరా
.....రెస్పాండెంట్స్ /ప్రతివాదులు

టు,
(R5) చేబ్రోలు వేదవతి W/o సురేష్,
వరపర్లవారిపాలెం, కందుకూరు టౌన్ &
మున్సిపాలిటీ S.P.S.R. నెల్లూరు డిస్ట్రిక్ట్

పై నెంబర్ దావాలో మీరు ప్రతివాది /రెస్పాండెంట్‌గా వున్నారు. మీరు పైకోర్టు నుండి అనేక సార్లు వాదులు నోటీసులు పంపినను మీరు తీసుకోనందున శ్రీ కోర్టు వారు ఈ నోటీసును పేపరు ప్రకటన ద్వారా మీకు తెలియచేయమని ఉత్తర్వులు వేసి, పైనెంబర్ దావాను తేది:17-10-2025కి వాయిదా వేసి వున్నారు. కావున ఆదినము ఉదయం గ.10-30 ని.లకు పైకోర్టు వారి ఎదుట మీరు స్వయంగాగాని లేక మీవకీలు ద్వారా గాని హాజరై మీఆక్షేపణలు తెలుపుకొనగలరు. లేని యెడల శ్రీ కోర్టు వారు మీ పరోక్షమున విచారించి తీర్మానించెదరు.

// కోర్ట్ వారి ఉత్తర్వుల మేరకు //
వాయిదా తేదీ: 17-10-2025

ఇట్లు
Ch. హరికృష్ణ
న్యాయవాది, కందుకూరు

మహారాజశ్రీ కందుకూరు సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

I.A.No. 464/2022
O.S.NO. 140/2018

కాకుమని తిరుపతయ్య .... పిటిషనరు /వాది
వర్సెస్
1.కాకుమని లక్ష్మయ్య (డైడ్) & వగైరా
.....రెస్పాండెంట్స్ /ప్రతివాదులు

టు,
(R5) చేబ్రోలు వేదవతి W/o సురేష్,
వరపర్లవారిపాలెం, కందుకూరు టౌన్ &
మున్సిపాలిటీ S.P.S.R. నెల్లూరు డిస్ట్రిక్ట్

పై నెంబర్ దావాలో మీరు ప్రతివాది /రెస్పాండెంట్‌గా వున్నారు. మీరు పై కోర్టు నుండి అనేక సార్లు వాదులు నోటీసులు పంపినను మీరు తీసుకోనందున శ్రీ కోర్టు వారు ఈ నోటీసును పేపరు ప్రకటన ద్వారా మీకు తెలియచేయమని ఉత్తర్వులు వేసి, పైనెంబర్ దావాను తేది:17-10-2025కి వాయిదా వేసి వున్నారు. కావున ఆ దినము ఉదయం గ.10-30 ని.లకు పైకోర్టు వారి ఎదుట మీరు స్వయంగాగాని లేక మీవకీలు ద్వారా గాని హాజరై మీఆక్షేపణలు తెలుపుకొనగలరు. లేని యెడల శ్రీ కోర్టు వారు మీ పరోక్షమున విచారించి తీర్మానించెదరు.

// కోర్ట్ వారి ఉత్తర్వుల మేరకు //
వాయిదా తేదీ: 17-10-2025

ఇట్లు
Ch. హరికృష్ణ
న్యాయవాది, కందుకూరు

మహారాజశ్రీ కందుకూరు సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

I.A.No. 465/2022
O.S.NO. 140/2018

కాకుమని తిరుపతయ్య .... పిటిషనరు /వాది
వర్సెస్
1.కాకుమని లక్ష్మయ్య (డైడ్) & వగైరా
.....రెస్పాండెంట్స్ /ప్రతివాదులు

టు,
(R5) చేబ్రోలు వేదవతి W/o సురేష్,
వరపర్లవారిపాలెం, కందుకూరు టౌన్ &
మున్సిపాలిటీ S.P.S.R. నెల్లూరు డిస్ట్రిక్ట్

పై నెంబర్ దావాలో మీరు ప్రతివాది /రెస్పాండెంట్‌గా వున్నారు. మీరు పై కోర్టు నుండి అనేక సార్లు వాదులు నోటీసులు పంపినను మీరు తీసుకోనందున శ్రీ కోర్టు వారు ఈ నోటీసును పేపరు ప్రకటన ద్వారా మీకు తెలియచేయమని ఉత్తర్వులు వేసి, పైనెంబర్ దావాను తేది:17-10-2025కి వాయిదా వేసి వున్నారు. కావున ఆ దినము ఉదయం గ.10-30 ని.లకు పైకోర్టు వారి ఎదుట మీరు స్వయంగాగాని లేక మీవకీలు ద్వారా గాని హాజరై మీఆక్షేపణలు తెలుపుకొనగలరు. లేని యెడల శ్రీ కోర్టు వారు మీ పరోక్షమున విచారించి తీర్మానించెదరు.

// కోర్ట్ వారి ఉత్తర్వుల మేరకు //
వాయిదా తేదీ: 17-10-2025

ఇట్లు
Ch. హరికృష్ణ
న్యాయవాది, కందుకూరు

పబ్లిక్ జనరల్ నోటీసు

ఇందు మూలముగా నా క్లయింట్ కరేటి జయకృష్ణ తండ్రి శేషయ్య నివాసం 16వ వార్డు, డోర్ నెం.16-2-49/4 సెల్ నెం.9398838426, కోటారెడ్డి నగర్, కందుకూరు పట్టణం మరియు మండలం, శ్రీపొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా గారు నాకు ఇచ్చిన సూచనల మేరకు సమస్త ప్రజలకు తెలియజేయునది ఏమనగా.

నా క్లయింట్ కరేటి జయకృష్ణ మరియు నిడమనూరి రాఘవులుగారి కుమారుడు వెంకటేశ్వర్లు ఇరువురు కలిసి కంకణాల నరసయ్య గారి కుమారుడు రామకృష్ణయ్య గారి వల్ల విక్రయించుకొని తేది 20.06.2011న కందుకూరు సబ్ రిజిష్టారు వారి ఆఫీసులో దస్తావేజు నెం.6742/2011రుగా నా క్లయింటు మరియు నిడమనూరి వెంకటేశ్వర్లు పేర రిజిష్టరు అయివున్నది.సదరు ఒరిజినల్ డాక్యుమెంట్స్ ఉన్న కవరు నాక్లయింటు తేది 07.10.2025నతన మోటారు బైకుకు తగిలించుకొని ఇంటి నుండి రిజిష్టరు ఆఫీసుకు బయలుదేరి వెళ్ళి చూడగా మార్గ మధ్యలో ఒరిజినల్ డాక్యుమెంట్స్ ఉన్న కవరు మిస్ అయినది. తదుపరి నా క్లయింట్ కరేటి జయకృష్ణ ఎంత వెతికననూ ఒరిజినల్ డాక్యుమెంట్స్ ఉన్న కవరు కనిపించలేదు. కావున పై తెలిపిన ఒరిజినల్ డాక్యుమెంట్స్ ఎవరికైన దొరికినచో నా క్లయింటు కరేటి జయకృష్ణకు చేర్చవలసినదిగా ఈ పబ్లిక్ జనరల్ నోటీసు ద్వారా తెలియజేయడమైనది.

షేక్. షంషుద్దీన్
అడ్వకేట్, కందుకూరు